రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 8, 2014

# ‘మావరిక్’ ఉద్భవించారు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఇది ఎన్నికల సమయం, మనము నిజంగా ప్రచారంలోకి దిగుతున్న సమయం. రాజకీయ పార్టీలన్నీ వారి ప్రచార ప్రణాలికలను, ఇతర పార్టీలతో సంబంధాలు, అభ్యర్ధుల ప్రకటన, ఎన్నికల ఎత్తుగడలను సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యి ఉన్నారు. ఆర్ధిక వనరుల సేకరణ, పత్రికలు, ప్రసారాలు, సామాజిక మాధ్యాలకు సరిపడే ప్రచార సామగ్రిని తయారు చేయడములో ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఎన్నికల సమయములో చాలా మంది గొప్ప ఆశయాలుగలిగిన వారు రాజకీయాల వైపు మొగ్గుతారు. అది మంచి ధోరణి.  దేశాభివృద్ధికి పాటుపడాలనే ఆశయంతో ముందుకు వస్తారు. చలనచిత్ర నటులను, క్రీడా కారులను, వారి రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగినవారిని,  పార్టీలు తమతో కలవమని కోరుతారు, వారిని కొన్ని సందర్భాల్లో అభ్యర్ధులుగా కూడా నిలబెడుతారు.  చాలా మందికి పార్టీలు మారడానికి ఇది మంచి సమయం. ఎన్నికల సమయములో పార్టీలు మారడాన్ని రాజకీయముగా ఒక వైపుకి మొగ్గడంగా వర్ణిస్తారు.

ఎన్నికలు అసాంప్రదాయులకు (ఇంగ్లీషులో వారిని ‘మావరిక్ లు’ అంటారు) కూడా మంచి సమయం. అసాంప్రదాయులు వారి ఆలోచనలోను, చర్యల్లోను స్వతంత్ర్యముగా వ్యవహరిస్తారు. వారికి సాంప్రదాయక నిబంధనలు వర్తించవు. సామాన్యులలా వ్యవహరించరు. కొన్ని సందర్భాల్లో గోల చేస్తారు, అనూహ్యంగా వ్యవహరిస్తారు. ప్రజల గమనాన్ని తమ వైపే తిప్పుకొనేందుకు వారు చాలా వ్యూహాలను వాడుతారు. వారు గమనాన్ని, ప్రచారాన్ని ఆస్వాదిస్తారు. వారికి రంగులు మార్చడం పెద్ద పనేమీ కాదు. వారు సాధారణ రాజకీయ వేత్తకంటే ప్రసారాలలో చాలా ఉత్సాహంగా వ్యవహరిస్తారు. ఇటువంటి అసాంప్రదాయక ఆలోచనలకు సామాజిక మీడియాలో చాలా ప్రాచుర్యం ఉన్నది. చాలా మంది అసాంప్రదీయులకు ఎవరికోసమైనా డబ్బు తీసుకొని పనిచేసే సిద్ధాంతం ఉంటుంది. ఎటువంటి వివాదాన్ని సృష్టిస్తే లభాదాయకమా అని వెతుకుతుంటారు.

'మావరిక్' అనే ఇంగ్లీషు పదానికి మూలం సామ్యుఎల్ ఆగస్టుస్ మావరిక్ అనే అతని పేరులో ఉన్నది, అతను ఒక భూస్వామి, అమెరికా లోని దక్షిణ కాలిఫోర్నియా రాష్ట్రంలో 19వ శతాబ్దములో శాసన సభ్యులుగా కూడా వ్యవహరించారు. ఒక భూస్వామిగా మొదలుపెట్టి, ఆయన తన తండ్రిగారి వ్యాపారములో పాల్గొని, ఆ తరువాత న్యాయ శాస్త్రం చదివి, న్యాయవాదిగా సేవలు అందించారు. ఆయనకు ఒక పశువుల గుంపు ఉండేది, వాటిని విశాలముగా విహరించనిచ్చారు. అలా 'మావరిక్' అంటే గుర్తుకోసం వాత పెట్టని బర్రె/ఆవు దూడ అని.

భారత దేశంలో కూడా మావరిక్ లు ఉన్నారు. విశాలంగా ఆలోచించగలవారు పార్టీల్లో కొంత కాలమే మనగలుగుతారు, ఆ తరువాత వారు ఇమడలేక పోతారు. కొందరు రాజకీయ పార్టీలు కూడా పెట్టారు. వారి పద్ధతి అసాంప్రదాయకం. వారు ఎక్కువ ప్రాచుర్యం కలిగిన వాదనలను ముందుకుతెస్తారు. మావరిక్ లకు ఇతరులపై సాక్ష్యాలు లేని ఆరోపణలు చేసే అలవాటు ఉంటుంది. సాంప్రదాయక రాజకీయ నేతలు వారితో వాగ్వాదానికి దిగడానికి నిరాకరిస్తారు, ఎందుకంటే వారు అనూహ్యమైన వాదనలకు పాల్పడుతారు. వారు ఒకరి చేతిలో కీలుబొమ్మ వ్యవహరిస్తారు.

మావరిక్ లతో ఎలా వ్యవహరించాలి అని నేను చాలా ఆలోచించాను. వారు రేపే ప్రశ్నలకు నలకు మీరు జవాబు చెబుతారా? వారు మీ ఇంట్లోకి చొరబడుతామంటే మీరు వారిని అలా కలవడానికి ఒప్పుకొంటారా? వారితో వాదనలకు దిగి వారిని కేంద్ర బిందువుగా చేయడానికి అనుమతిస్తారా లేక మీ సాంప్రదాయ పరంగా ఉండే అంశాలకే పరిమితమయ్యి వారిని విస్మరిస్తారా? ఇది సరైన చర్య అని నా అభిప్రాయం. నిశ్శబ్దం మావరిక్ కి సరైన సమాధానం. నిశ్శబ్దం ఒక గౌరవమైనపని. మావరిక్ లకు ఉండే వింత అంశాలపై చర్చించడం నుండి అది నిన్ను కాపాడుతుంది. అందువలన అరవింద్ కేజ్రివాల్ కు తనతో సంప్రదించే అవకాశం ఇవ్వరాదని నరేంద్ర మోడీకి సరైన సలహా ఇవ్వడం జరిగింది.

✳✳✳✳✳